




## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కందుల

2లో


RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
జనవరి : 01 బుధవారం సంపుటి : 29 సంచిక : 01


# అట్టహాసంగా అగ్ని న్యూస్ క్యాలెండర్ ఆవిష్కరణ






- నిజాయితీకి నిలువెత్తు నిదర్శనం అగ్ని న్యూస్ - ఎమ్మెల్యే కందుల
- రాగద్వేషాలకు అతీతంగా కథనాలు అగ్ని కే సాధ్యం - మాజీ ఎమ్మెల్యే అన్నా
- వాస్తవాలను వెలికి తీసే పత్రిక అగ్ని.. ఇమ్మడి కాశీనాథ్,డీవీ కృష్ణారెడ్డి, శాసనాల

అగ్ని న్యూస్, మార్కాపురం (డిసెంబర్ 31)

మార్కాపురం కేంద్రంగా ప్రకాశం జిల్లాలో సంచలన కథనాలతో ప్రజలకు సమగ్ర సమాచారం అందిస్తున్న అగ్ని న్యూస్ 2025 క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం మంగళవారం రాత్రి అట్టహాసంగా జరిగింది. తన స్వగృహంలో క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ నిజాయితీకి నిలువుటద్దంగా అగ్ని కథనాలు ఉంటాయని వ్యాఖ్యానించారు. భవిష్యత్తులో పత్రిక మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు జవ్వాజి రామాంజుల రెడ్డి, చక్క మధు,బీజేపీ నియోజకవర్గ ఇన్చార్జి పివి కృష్ణారావు, ఎస్జీఐటి రామాంజిరెడ్డి, పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.మాజీ ఎమ్మెల్యే, వైఎస్ఆర్సిపి మార్కాపురం నియోజకవర్గ ఇన్చార్జి అన్నా రాంబాబు,జవహర్ నగర్ లోని ఆయన స్వగృహంలో అగ్ని న్యూస్ క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ రాగద్వేషాలకు అతీతంగా అగ్ని కథనాలు ఇస్తూ ప్రజలకు చేరువైందని పేర్కొన్నారు. ముమ్ముందు కూడా ప్రజల పక్షాన అగ్ని నిలవాలని ఆయన అభిలషించారు. ఈ కార్యక్రమంలో మర్రిపూడి

2లో

## రోజులు మనవే ఏ ఒక్కరు అ ధైర్య పడవద్దు



**- వైకాపా రాష్ట్ర అధికార ప్రతినిధి, ఎమ్మెల్యే చంద్రశేఖర్**

అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (డిసెంబర్ 31):

రాష్ట్రంలో ఏ ఒక్కరు అధైర్య పడవలసిన అగత్యం లేదని రోజులు మనవేనని ఎర్రగొండ పాలెం శాసనసభ్యులు, వైయస్సార్సీపి రాష్ట్ర అధికార ప్రతినిధి తాటిపర్తి చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. ముందుగా రాష్ట్ర ప్రజలకు ఆయన ముందుగా నియోజకవర్గ ప్రజానీకానికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.స్వర్ణాంధ్ర, సుభిక్ష పాలన కేవలం జగనన్నకు మాత్రమే సాధ్యమవుతుందని, అడ్డగోలు హామీలతో అధికారం చేపట్టినప్రభుత్వంపై ఈపాటికి ప్రజల విశ్వాసం సన్నగిల్లిందన్నారు. రోజులు మనవే అని మంచి రోజుల కోసం ఎదురు చూద్దామని అందుకు ప్రజా నాయకుడు జగనన్న ప్రజల వెంట ఉన్నారని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. నూతన సంవత్సర వేడుకలను రాష్ట్ర ప్రజలంతా సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.

## నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు




2లో

### కూటమి ప్రభుత్వంతో

## ప్రజలకు మేలు



**- తెదేపా ఇంచార్జ్ గూడూరి**

అగ్ని న్యూస్, యర్రగొండపాలెం (డిసెంబర్ 31):

కూటమి ప్రభుత్వంతో రాష్ట్ర ప్రజలంతా సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఎర్రగొండపాలెం తెదేపా ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు కోరారు. ఆయన నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు అందించారు. ప్రజలంతా ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలో సంతోషంగా ఉండాలని కోరారు. గతంలో ఏ ప్రభుత్వాలు చేపట్టని రీతిలో

2లో

## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కందుల

మొదటి పేజి తరువాయి

అగ్నిన్యూస్,మార్కాపురం (డిసెంబర్ 31):నియోజకవర్గ ప్రజానీకానికి, తెలుగుదేశం – జనసేన – బిజెపి నాయకులకు, కార్యకర్తలకు,పార్టీ కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. 2025 నూతన సంవత్సరాన్ని స్వాగతిద్దామని నూతన సంవత్సర వేడుకల్లో అందరం ఒకటవుదామని పూలదండలు, బొకేలు, శాలువాల,సంస్కృతిని వీడి,పేద విద్యార్థులకు ఉపయోగపడే పుస్తకాలతో కలిసి శుభాకాంక్షలు తెలపాలని కోరారు. వాటికి పెట్టే ఖర్చుతో చదువుకునే పేద విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు , పెన్సిల్ లు, ఎరైజర్ లు, షార్ప్నర్ లు, జామెంట్రీ బాక్సులతోతనకు శుభాకాంక్షలు తెలపాలని ఎమ్మెల్యే కందుల కోరారు.

## అట్టహాసంగా అగ్ని న్యూస్ క్యాలెండర్ ఆవిష్కరణ

మొదటి పేజి తరువాయి

ఎంపీపీ వాకా వెంకటరెడ్డి, పొదిలి వైకాపా నాయకులు సంజీవరెడ్డి, మార్కాపురం నాయకులు బొగ్గు సుబ్బారెడ్డి, కౌన్సిలర్ ముంగమూరుశ్రీనివాస్, పత్తి కృష్ణ,మలిపెద్ది కేశవ, తదితరులు పాల్గొన్నారు. అగ్ని పత్రిక నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడుతూ ప్రజలకు చేరువైందని, జనసేన మార్కాపురం నియోజకవర్గ ఇన్చార్జి ఇమ్మడి కాశీనాథ్ వ్యాఖ్యానించారు. మంగళవారం రాత్రి పార్టీ కార్యాలయంలో ఆయన అగ్ని న్యూస్ క్యాలెండర్ను ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు శిరిగిరి శ్రీనివాస్, నరసింహారావు,బొందిలి కాశీరాం సింగ్,లాయర్ రవీంద్ర తదితరులు పాల్గొన్నారు. అగ్ని పత్రిక వాస్తవానికి దగ్గరగా వార్తలు ఇస్తూ అన్ని వర్గాల మన్ననలను పొందింది అని మాజీ ఏఎంసీ చైర్మన్ టిడిపి నాయకులు డివి కృష్ణారెడ్డి, జిల్లా టిడిపి అధికార ప్రతినిధి శాసనాల వీరబ్రహ్మం లు పేర్కొన్నారు. మంగళవారం రాత్రి డివి కృష్ణారెడ్డి స్వగృహంలో క్యాలెండర్ను ఆవిష్కరించిన అనంతరం శాసనాల మాట్లాడుతూ అగ్ని పత్రిక మార్కాపురం డివిజన్లోనే కాక జిల్లా మొత్తం విస్తరించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఆర్కెజె నరసింహం, అగ్ని న్యూస్ ఎడిటర్ కాళంరాజు రామకృష్ణ, మార్కాపురం నియోజకవర్గ స్టాఫ్ రిపోర్టర్ గుమ్మ నాగార్జున యాదవ్ గిద్దలూరు నియోజకవర్గ స్టాఫ్ రిపోర్టర్ అవిసినేని రమణయ్య, సీనియర్ రిపోర్టర్ శివ కేశవ , హెచ్ ఎం టీవీ రిపోర్టర్ శ్రీనివాస్,స్టూడియో ఎన్ రిపోర్టర్ శ్రీకాంత్ , ఓబయ్య తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

మొదటి పేజి తరువాయి

అగ్ని న్యూస్,మార్కాపురం (డిసెంబర్ 31): మార్కాపురం నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి అన్నా రాంబాబు నియోజకవర్గ ప్రజానీకానికి,పార్టీ నాయకులకు, కార్యకర్తలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుధవారం ఉదయం 9.30 గంటలకు జవహర్ నగర్ కాలనీ లోని వైసీపీ కార్యాలయం నందు నూతన సంవత్సర సందర్బంగా పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన భారీ కేక్ కటింగ్ కార్యక్రమానికి అందరు వచ్చి భాగస్వాములు కావాలని కోరారు. నూతన సంవత్సర వేడుకలకు వచ్చేటప్పుడు పూలమాలలు,బొకేలు, శాలువాల వంటి కానుకలు దయవుంచి తీసుకురావద్దని ,వీలయితే పేద విద్యార్థులకు ఉపయోగపడే పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు వంటి స్టేషనరీ లేదా ఇతరత్రా పేదలకు ఉపయోగపడేవి మాత్రమే తీసుకురాగలరని అన్నా రాంబాబు కోరారు.

## కూటమి ప్రభుత్వంతో ప్రజలకు మేలు

మొదటి పేజి తరువాయి

కూటమి ప్రభుత్వం అనేకసంక్షేమ పథకాలను అమలు చేసిందన్నారు. ఈ ప్రభుత్వంలో రాష్ట్ర ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉన్నారని ఆయన తెలిపారు. అనంతరం నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు అందించారు.

## నూతన సంవత్సర వేడుకల పేరుతో అత్యుత్సాహం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవు



**- సర్కిల్ ఇన్స్పెక్టర్ సుబ్బారావు**


అగ్ని న్యూస్,మార్కాపురం (డిసెంబర్ 31):

నూతన సంవత్సర వేడుకల పేరుతో అత్యుత్సాహం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవనీ, మద్యం సేవించి వాహనాలు నడిపిన, మద్యం మత్తులో అల్లర్లకు పాల్పడితే చట్ట ప్రకారం కఠిన చర్యలుంటాయని మార్కాపురం సర్కిల్ సి.ఐ, పి సుబ్బారావు తెలిపారు. అర్ధరాత్రి ఆరు బయట వేడుకలకు అనుమతులు లేవనీ సెక్షన్ 30 పోలీస్ యాక్ట్, సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్ అమలులో ఉన్నందున బహిరంగ ప్రదేశాలలో ఐదుగురు అంతకన్నా ఎక్కువ వ్యక్తులు గుమ్మిగూడటం నిషేధమని,ఆరు బయట ప్రదేశాలలో డి.జె.లు, ఎక్కువ శబ్దాన్ని ఇచ్చే సౌండ్ సిస్టంను వినియోగించరాదనీ, మద్యం సేవించి రోడ్లపై వాహనములు నడిపితే వారిపై కఠిన చర్యలు తీసుకొనబడునని హెచ్చరించారు. గుంపులు, గుంపులుగా చేరి నడి రోడ్డుపై కేకులు కోసి అల్లర్లు చేయవద్దని, డిసెంబర్ 31వ తేదీన రాత్రి వేళ కేకలు వేస్తూ వాహనాలపై తిరగరాదని, డిసెంబర్ 31వ తేదీన రాత్రి పట్టణం లోని అన్ని ప్రాంతాలలో గస్తీ ముమ్మరంగా ఉంటుందని తెలిపారు. ద్విచక్ర వాహనాలకు సైలెన్సర్ తీసేసి అధిక శబ్దాలతో హెూరెత్తించడటం, బాణాసంచా పేల్చడం వంటి వాటి వలన ప్రశాంతతకు భంగం కలిగి వృద్ధులకు, చిన్న పిల్లలకు, రోగులకు, ఇబ్బంది కలుగుతుందని కావున ఇలాంటి వాటికి పాల్పడితే తగిన చర్యలు తీసుకొనబడునన్నారు. అధిక మత్తు వల్ల విచక్షణ కోల్పోయి దుర్మార్గపు పనులు చేసే అవకాశం ఉంది. అలాగే ప్రమాదాలు సంభవించి ప్రాణాలు కోల్పోయిన సందర్భాలు ఉన్నాయని, మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించినా, ఈవ్ టీజింగ్ కు పాల్పడినా చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకోబడును. తల్లిదండ్రులు ఈవిషయాలను గమనించి పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొవాలని తెలిపారు.




ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy


## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన జనసేన నాయకులు ఇమ్మడి



అగ్నిన్యూస్,మార్కాపురం (డిసెంబర్31):

2025 నూతన సంవత్సరం సందర్భంగా నాయకులు, కార్యకర్తలు,ప్రజలకు జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్ సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలియజేయు ప్రజానీకానికి బుధవారం ఉదయం 07:30 గంటల నుండి మధ్యాహ్నం 02:00 గంటల వరకు జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ కార్యాలయం నందు ఇమ్మడి కాశీనాథ్ ప్రజలకు అందుబాటులో ఉంటారని కావున మార్కాపురం నియోజకవర్గ ప్రజలు గమనించాలని ఆయన తెలిపారు.

## ఎన్ టి ఆర్ భరోసా పింఛన్లను పంపిణి చేసిన ఎరిక్షన్ బాబు



అగ్నిన్యూస్,యర్రగొండపాలెం(డిసెంబర్31):

రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఎన్ టి ఆర్ భరోసా పింఛన్ పంపిణి కార్యక్రమంలో భాగంగా యర్రగొండపాలెం పట్టణంలోని ఇజ్రాయల్ పేట లో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు స్వయంగా పాల్గొని పింఛన్లను పంపిణి చేశారు. నూతన సంవత్సర కానుకగా ఒకరోజు ముందే కూటమి ప్రభుత్వం, చంద్రబాబు నాయకత్వంలో ఎన్ టి ఆర్ భరోసా పింఛన్లను పంపిణి చేశామన్నారు. ఉదయం 10 గంటలకే యర్రగొండపాలెం నియోజకవర్గంలో సచివాలయ సిబ్బందితో కలిసి 90% పింఛన్లను పంపిణీ చేసామన్నారు. వృద్దాప్య, వితంతు, పింఛన్ దారులకు 4వేలు, వికలాంగులకు 6వేలు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీపీ శ్రీనివాసరావు , పంచాయతీ కార్యదర్శి ఈదుల రాజశేఖర్ రెడ్డి , టీడీపీ కూటమి నాయకులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా వితంతు పెన్షన్ అందజేత





అగ్నిన్యూస్,తర్లుపాడు(డిసెంబర్31):

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు భర్త చనిపోయిన నెల లోపే పెన్షన్ మంజూరు చేయాలనీ రాష్ట్ర ప్రభుత్వం శంకల్పించగా తూచా తప్పకుండ అధికారులు అమలు చేస్తున్నారు. అందులో భాగంగా తర్లుపాడు మండలం లో వితంతు పెన్షన్ కొత్తవి 3 రికి మంజూరు కాగా సీతానాగులవరం, తుమ్మలచెరువు, గ్రామాల్లో ఒక్కొక్కరికి మంజూరు కాగా తాడి వారి పల్లి గ్రామానికి చెందిన పెన్షనర్ బాలమ్మ భర్త నవంబర్ నెలలో మరణించగా, ప్రభుత్వం కుటుంబానికి ఆర్థిక సహాయం అందించేందుకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకంలో భాగంగా వితంతు పెన్షన్ శాంక్షన్ చేసింది. జనవరి పండుగ రావటం తో , 31 డిసెంబర్ 2024న, ఈ పెన్షన్ ఆర్డర్‌ను పెన్షన్ నగదును టీడీపీ నాయకులు కంచర్ల కాశయ్య, తాడివారిపల్లి సర్పంచ్ జాన్ రత్నం చేతుల మీదుగా బాలమ్మ కి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పంచాయతీ సెక్రటరీ ఎం. అనూష, వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ శ్రీధర్ రెడ్డి, వీఆర్ఓ మస్తానయ్య, డిజిటల్ అసిస్టెంట్ హర్షవర్ధన్ రెడ్డి, మహిళా పోలీస్, ఏఎన్ఎం, సర్వేయర్ తదితర అధికారులు పాల్గొన్నారు.



## రాష్ట్ర స్థాయిలో ప్రతిభ చాటిన బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థి సాకేత్...

అగ్నిన్యూస్,మార్కాపురం (డిసెంబర్ 31):రాష్ట్ర స్థాయి ప్రతిభ అన్వేషణ పరీక్ష - కౌశల్ 2024 లో 8వ తరగతి విద్యార్థి బానుసాకేత్ బహుమతి సాధించిన సందర్బంగా అభినందన కార్యక్రమం ప్రధానోపాధ్యాయులు మునగాల చంద్ర శేఖర్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. పోటీ పరీక్షలకు అనుగుణంగా విజయం సాధించేలా విద్యార్థులను తీర్చిదిద్దాలని, అప్పుడే విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదుగుతారని, రాష్ట్ర స్థాయిలో బహుమతి సాధించడం ద్వారా పాఠశాల పేరు రాష్ట్ర వేదికపై మెరిపించిన విద్యార్థి బాను సాకేత్ ని, గైడ్ టీచర్ వేణుగోపాల్ ని అభినందించారు. పోటీ పరీక్షలలో విజయం సాధించాలంటే చక్కటి సంకల్పం, అలుపెరగని కృషి, కఠోర శ్రమ మాత్రమే కాకుండా వెన్నుదన్నుగా ప్రోత్సహించే ఉపాధ్యాయుల మార్గ దర్శకత్వం కూడా అవసరం అని ఆ దిశలో ప్రోత్సహించిన వేణుగోపాల్ ను, బహుమతి సాధించిన విద్యార్థి భాను సాకేత్ ని అభినందిస్తున్నానని పేర్కొన్నారు.రాష్ట్ర స్థాయి కి ఎంపికయిన విద్యార్థి భాను సాకేత్ ఈ నెల 29,30 తారీఖులలో విజయవాడ స్కూల్ ఆఫ్ ప్లేయనింగ్ అండ్ ఆర్కిటెక్చర్ నందు నిర్వహించిన రాష్ట్ర స్థాయి ప్రతిభాన్వేషణ పరీక్ష నందు 8వ తరగతి పోస్టర్ ప్రజెంటేషన్ విభాగంలో రాష్ట్ర స్థాయిలో 26 జిల్లాల నుండి ఎంపికయిన మొదటి, రెండు విద్యార్థులు పాల్గొన్న వారి నుండి టాప్ సిక్స్ విద్యార్థులను ఎంపిక చేయగా మన విద్యార్థి భాను సాకేత్ టాప్ ఫోర్ లో నిలిచి, మెమెంటో మరియు 1500 నగదు బహుమతి ని విజయవాడ ఎమ్మెల్యే గద్దె రామమోహనరావు , కౌశల్ జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రభాకర శాస్త్రి, కౌశల్ రాష్ట్ర అధ్యక్షులు విష్ణుకుమార్ చేతుల మీదుగా అందుకోవడం జరిగిందని గైడ్ టీచర్ కాళంరాజు వేణుగోపాల్ వివరించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు యన్.వెంకటేశ్వర్లు.. శ్యామ్ సుభాకర్.. వి. ఆంజనేయులు, యస్.భాస్కర్ రెడ్డి, ఓర్సగాలయ్య, రజనీ కుమార్, సయీముల్లా , వీరారెడ్డి , చెన్నారెడ్డి, వినోద్ కుమార్, కృష్ణారెడ్డి, శ్రీనివాసులు విద్యార్థి భాను సాకేత్ తల్లి తండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## బాలికల భవిష్యత్తు కోసం కిషోరి వికాస్



అగ్నిన్యూస్,తర్లుపాడు(డిసెంబర్31): మండల కేంద్రమైన తర్లుపాడు గ్రామం లో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఐసిడిఎస్ సూపర్ వైజర్ కృష్ణవేణి ఆధ్వర్యంలో హెచ్ యం యం సుధాకర్ పర్యవేక్షణలో కిషోర బాలికలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వెల్ఫేర్ సుధీర్ మాట్లాడుతూ బాలికలు బంగారు భవిషత్తు కోసం ముందుకు నడవాలని,ఉజ్వల ఆరోగ్యకరమైన దిశగా నడిచేందుకు చేయూత నివ్వాలని అన్నారు. 11-18 సంవత్సరాల బాలికలు విద్యా ఆరోగ్యం,భద్రత ఆర్థిక స్వావలంబనను మెరుగు పరుచుకోవాలని బాలికలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ రాజేశ్వరి, అంగన్వాడీ టీచర్స్ పద్మావతి, లలిత, అచ్చమ్మ, సత్యనారాయనమ్మ, శివ, నాసరమ్మా తదితరులు పాల్గొన్నారు.

## బి ఐ ఎస్ వారి పరిశ్రమల సందర్శన యాత్ర



అగ్నిన్యూస్,మార్కాపురం(డిసెంబర్31): బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్స్ వారు ఏర్పాటు చేసిన పరిశ్రమల సందర్శన లో భాగంగా చెన్నారెడ్డి పల్లె జడ్ పి హెచ్ ఎస్ విద్యార్థులు కడప జిల్లా బద్వేలుకు సమీపంలోని సెంచరీ ప్లై వుడ్ కంపెనీ ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో బి ఐ ఎస్ తరపున జి. కిషోర్ హాజరయ్యారు. మొదటగా పాఠశాల లో బి ఐ ఎస్ కార్యక్రమాల పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై. శ్రీనివాస రావు,ఉపాధ్యాయులు ఒ. వి. రవిశేఖర రెడ్డి(మెంటర్ బి ఐ ఎస్), ఒ.నరసింహారావు 8,9 వ తరగతుల విద్యార్థులు 26 మంది తో కలిసి సెంచరీ కంపెనీ సందర్శనకు బయలు దేరారు. కంపెనీ యాజమాన్యం సాదరంగా ఆహ్వానించి, కంపెనీ ని త్రిప్పి చూపించి విద్యార్థులకు వివరించడానికి ఇద్దరు ఉద్యోగులను కేటాయించారు. సుబాబుల్, మామిడి కర్ర ను ఉపయోగించి ప్లై వుడ్ తయారు చేస్తారని చెప్పారు. అంతా ఆటోమేటిక్ మిషన్ ల ద్వారా జరుగుతుందని కర్రను ముక్కలయ్యే దశనుండి చివరకు ప్లై వుడ్ తయారయ్యేంతవరకు వివిధ దశలను చూపిస్తూ వివరించారు. అన్ని యంత్రాలను కంప్యూటర్ ద్వారా గమనిస్తూ విద్యార్థులు తమ సందేహాలను అడుగుతు చాలా ఆసక్తిగా కంపెనీ లోని అన్ని విషయాలను తెలుసుకున్నారు. యంత్రాల పని తీరు, నిర్వహణ విధానం, అయిన ఖర్చు ను తెలుసుకుని ఉత్పత్తి అయిన వుడ్ ను చూసి విద్యార్థులు ఆశ్చర్యానికి లోనయ్యారు. చక్కని ఆతిధ్యం ఇచ్చి విద్యార్థులకు అన్ని విషయాలను వివరించిన కంపెనీ యాజమాన్యానికి ఉపాధ్యాయులు ధన్యవాదాలు తెలియజేశారు.

## మండలం బిజెపి అధ్యక్షులుగా మాదాల సూర్యనారాయణ ఏకగ్రీవ ఎన్నిక



అగ్నిన్యూస్,ఎర్రగొండపాలెం (డిసెంబర్31): మంగళవారం బిజెపి రాష్ట్ర. జిల్లా ఆదేశాల మేరకు బిజెపి ఎర్రగొండపాలెం మండలం బిజెపి అధ్యక్షులుగా నూతనంగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నా మాదాల సూర్యనారాయణ ను ప్రకటించినట్టుగా ఎర్రగొండపాలెం నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్, మండల ఆర్ఓ ఎనుముల నాగేశ్వరావు ప్రకటించారు. ఎర్రగొండపాలెం మండల బూత్ కమిటీ మొత్తం 59గాను 31 బూత్ కమిటీ ని చేయడం జరిగింది. బూత్ కమిటీల అందరూ మండల అధ్యక్షున్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికలలో నియోజవర్గ ఇన్చార్జి ఎనుముల నాగేశ్వరావు మాట్లాడుతూ మండలం లోని బిజెపి పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని అన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పేద బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు ప్రవేశ పెట్టడం జరిగిందని, ఈ పథకాలన్నీ బూత్ స్థాయిలో మండల స్థాయిలో సీనియర్ నాయకులు కార్యకర్తలు అందరూ కూడా కలిసి ప్రతి పేదవానికి రైతందానికి మేలు జరిగే విధంగా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవసోత్ వెంకటేశ్వర్లు నాయక్ ఎస్టీ మోర్చా జోనల్ ఇంచార్జి బిజెపి సీనియర్ నాయకులు భద్రయ్య గౌడ, ప్రతాప్ రెడ్డి,సూరే ఆంజనేయులు,బూత్ కమిటీ అధ్యక్షులువెంకట గురువయ్య,పులి వెంకటేశ్వర్లు,నక్క వెంకటేశ్వర్లు లోకయా, మరియబాబు నాగార్జున,శివాంజనేయులు కాశి,యోగయ్య, దొంత వెంకటేశ్వర్లు. పెరుమాళ్ళ అశోక్,నాగ చారి పెద్దన్న. అశోక్ రామేశ్వర్,అచ్చిరెడ్డి,డేవిడ్ పోయిన గోవింద్, వడ్లమూడి బ్రహ్మయ్య. సుధాకర్. మస్తాన్వలి, దూదేకుల కాశయ్య, జి ప్రభాకర్ నాయక్. మంత్రునాయక్ సత్యనారాయణ చంద్రమోహన్ రమేష్, పెద్ద పోగుల మహేష్ . బిజెపి కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## వైజ్ఞానిక ప్రదర్శనలు నిర్వహించడం వలన విద్యార్థులు ఉత్తేజితులు అవుతారు



అగ్నిన్యూస్,పెద్దారవీడు(డిసెంబర్31): మండల స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శన 2024-25 పెద్దారవీడు మండలంలో ఘనంగా నిర్వహించడమైనది. ఈ ఈ కార్యక్రమంలో మండలంలోని 10 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు 4 ప్రాథమికోన్నత పాఠశాలలు, కస్తూర్బా బాలికల పాఠశాలలు పాల్గొన్నాయి. ముఖ్యఅతిథిగా పాల్గొన్న మండల విద్యాశాఖ అధికారి ప్రగడ శ్రీనివాసులు మాట్లాడుతూ విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలు నిర్వహించడం వలన విద్యార్థులు ఉత్తేజితులు అవుతారని నూతన ఆవిష్కరణలను కనుకొంటారని అలాగే ప్రదర్శనలో ప్రదర్శింపబడిన వివిధ ప్రాజెక్టులు ఆలోచింపజేసేవిగా ఉన్నాయని విద్యార్థులను కొనియాడారు. భౌతిక శాస్త్రం, రసాయనిక శాస్త్రం, జీవశాస్త్రం, గణితం, పర్యావరణం, మొదలగు అంశాలలో వివిధ ప్రాజెక్టులు ప్రదర్శింపబడినాయి. స్థానిక జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్ సుబ్బారెడ్డి,వారి సిబ్బంది జడ్జీలుగా వ్యవహరించి అంశాల వారీగా ప్రథమ ద్వితీయ స్థానములను నిర్ణయించి విద్యార్థులకు బహుమతులు ప్రశంసా పత్రములు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక ఉన్నత పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయుడు జి. శ్రీధర్, దేవరాజు గట్టు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కృష్ణారెడ్డి, మండలంలోని వివిధ పాఠశాలల నుండి వచ్చిన ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy




# మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చిరస్మరణీయులు

- సంస్మరణ సభలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా

అగ్నిన్యూస్,ఒంగోలు(డిసెంబర్ 31): దేశాన్ని ఆర్థిక సంక్షోభం నుంచి గట్టెక్కించి ప్రపంచ దేశాలలో మూడవ ఆర్థికంగా అభివృద్ధి చెందిన దేశంగా పేరుగాంచే విధంగా కృషి చేసిన కృషీవలుడు మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చిరస్మరణీయులని మంగళవారం ఒంగోలు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన మన్మోహన్ సింగ్ సంస్కరణ సభలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా అన్నారు.సభకు అధ్యక్షత వహించి షేక్ సైదా మాట్లాడుతూ మన్మోహన్ సింగ్ ప్రధానిగా బాధ్యతలు చేపట్టే సమయంలో దేశం పూర్తిగా ఆర్థిక సంక్షోభంలో చిక్కుకొని, ప్రపంచ ఆర్థిక మద్యంలో చిక్కుకొని విల,విలాడుతున్న తరుణంలో మన్మోహన్ సింగ్ అనేక ఆర్థిక సంస్కరణలు తీసుకొచ్చి అభివృద్ధి చెందిన ప్రపంచ దేశాల సరసన నిలిపిన మహోన్నతుడు మన్మోహన్ సింగ్ అని ఆయన కొనియాడారు. మన్మోహన్ సింగ్ కి భారతరత్న ఇవ్వాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.ఆయన తీసుకొచ్చిన గ్రామీణ ఉపాధి హామీ పథకం, విద్యా హక్కు, ఆహార భద్రత చట్టం,సమాచార హక్కు చట్టం, ఆధార్ కార్డు లాంటి ఎన్నో వినూత్న పథకాలు దేశ ప్రజలకు ఉపయోగపడ్డాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఈదా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ స్వతహాగా ఆర్థికవేత్త అయిన మన్మోహన్ సింగ్ రిజర్వ్‌బ్యాంక్ గవర్నర్‌గా, దేశ ఆర్థిక శాఖ మంత్రిగా అనేక బాధ్యతలు నిర్వహించి దేశానికి అమూల్యమైన సేవలు అందించారని ఆయన కొనియాడారు.కనిగిరి నియోజకవర్గం సమన్వయకర్త జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు దేవరపల్లి సుబ్బారెడ్డి మాట్లాడుతూ మన్మోహన్ సింగ్ గ్రామీణ పేదల కోసం కరువు పనులు చేపట్టి గ్రామీణ కార్మికులకు శ్రామికులకు చిన్న కారు సన్నకారు రైతులకు ఉపాధి కల్పించిన ఘనత ఆయనకే దక్కుతుందని ఆయన అన్నారు.జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు షేక్ రసూల్ మాట్లాడుతూ దేశంలో లౌకిక వ్యవస్థ కాపాడటం కోసం మన్మోహన్ సింగ్ విశేషమైన కృషి చేశారని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ లీగల్సేల్ అధ్యక్షులు సుదర్శన రవి, సంతనూతలపాడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు చీమకుర్తి సుబ్బారావు, పార్టీ సీనియర్ నాయకులు గోరంట్ల కోటేశ్వరరావు, ఒంగోలు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తెలకపల్లి బుజ్జి, కొండేపి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, పైనం మధు, వేణు రాజు మహేష్, డి. కోటేశ్వరరావు, శేఖర్, వలి, అంకబాబు, సమీర్ తదితరులు పాల్గొన్నారు.

# మాల్యవంతునిపాడులో పొలంపిలుస్తుంది కార్యక్రమం




అగ్నిన్యూస్,మార్కాపురం(డిసెంబర్31):మంగళవారం మండలంలోని మాల్యవంతునిపాడు, కోలభీమునిపాడు గ్రామాల యందు మండల వ్యవసాయ అధికారి దేవిరెడ్డి శ్రీనివాసులు అధ్యక్షతన పొలంపిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా రైతులతో పాటు క్షేత్రస్థాయిలో పర్యటించి కంది, మిరప, బొప్పాయి పంటలను పరిశీలించారు.కందిలో మారుకామచ్చల పురుగును గమనించి దాని నివారణకు ఇమామెక్టిన్ న్ బెంజోయెట్ 100 గ్రాములు ఒక ఎకరానికి పిచికారీ చేయాలని తెలిపారు. అలానే మిరప పైరులో కాయ మచ్చ తెగులును గమనించి దాని నివారణకు క్లోరోథయోనిల్ అనే మందును 250 గ్రాములు పిచికారీ చేయాలని తెలిపారు. అలానే బొప్పాయి పంటను పరిశీలించి అందులో తీసుకోవలసిన సస్యరక్షణ చర్యల గురించి వివరించారు.తదుపరి మాల్యవంతునిపాడు, కొలభీమునిపాడు గ్రామాల యందు గ్రామ సభలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ రబీ 2024-25 సీజన్ యందు సాగు చేసిన ప్రతీ పంటను రైతు సేవాకేంద్రంలోని సిబ్బందిని సంప్రదించి పంట నమోదు చేపించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాల్యవంతుని పాడు, కోలాభీమునిపాడు రైతుసేవా కేంద్రం సిబ్బంది నాగవేణి, సంధ్యా, రైతులు పాల్గొన్నారు.



## చెన్నారెడ్డిపల్లి, మీర్జాపేటలో పొలం పిలుస్తోంది కార్యక్రమం



అగ్నిన్యూస్,తర్లుపాడు(డిసెంబర్31): మండలంలోని చెన్నారెడ్డిపల్లి, మీర్జాపేట గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం మంగళవారం ఏవో టి. వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఏ ఓ మాట్లాడుతూ కంది ఎల్ ఆర్ జి 52 రకం సాగు చేసిన పంటలో నైతే పూత మళ్లీ వచ్చే దానికి అవకాశం ఉందని, మిగతా రకాల కొరకు పురుగు మందు పిచికారి సమయంలో ఎకరాకు 1కెజీ 13.0.45 ను కలిపి పిచికారి చేసుకొనటం వలన కొంతమేర పూత రాగలరని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉద్యాన శాఖ అధికారి డి. రమేష్ మిరప పంటను గురించి మాట్లాడుతూ రైతులకు మిరప పంటలో చేపట్టవలిసిన యాజమాన్య పద్ధతులు గురించి వివరిస్తూ ప్రస్తుతం రాత్రి ఉష్ణోగ్రత తగ్గడం వల్ల ఆకుమచ్చ తెగులు, బూజు తెగులు, కాయకుళ్ళు సంబంధించిన శిలేంద్రజాలంఆశించే అవకాశం ఉందనీ నివారణకు కాపరాక్సీక్లోరైడ్ (లేదా) కార్బెండిజం 350 గ్రాములు ఒక ఎకరానికి (లేదా)అజాక్సిస్ట్రోబిన్, డైఫినోకానజోల్ 150-200 మీ.లీ ఎకరానికి పిచికారి చేసి వీటి వ్యాప్తిని అరికట్టవచ్చును. ఈ కార్యక్రమంలో మీర్జా పేట సర్పంచ్ డి. పెద్ద మీరయ్య, గ్రామ సహాయక సిబ్బంది దేవేంద్ర గౌడ్, విష్ణు, సావిత్రి, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## సర్విరెడ్డిపల్లి,బావాపురం గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం




అగ్నిన్యూస్,కొమరోలు(డిసెంబర్31):మండలంలోని సర్విరెడ్డిపల్లి, బావాపురం గ్రామాల్లో స్థానిక మండల వ్యవసాయాధికారి కె.రాజశ్రీ ఆధ్వర్యంలో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి రాజశ్రీ మాట్లాడుతూ సస్య రక్షణ -రైతు భద్రత లో పురుగు మందుల పిచికారీ లో రైతుల గమనించవలసిన జాగ్రత్తలు గురించి వివరించారు. పురుగు మందులు విషపూరితాలని, వీటిని పైరు పై పిసచికారి చేసేటప్పుడు కనీస జాగ్రత్తలు కూడా తీసుకోవడం లేదని వాడిన ఖాళీ ముందు డబ్బాలను సీసాలను భూమిలో పాతి పెట్టకుండా, పొలాల్లో తగలబెట్టకుండా, నివాస ప్రాంతాల్లో చిందరవందరగా పడవేస్తున్నారని లేదా ఇంటి అవసరాలకు వాడుతున్నారని అందువల్ల గ్రామ పరిసరాలు విషపూరితమై తీవ్ర అనారోగ్య సమస్యలను కలిగిస్తున్నాయనీ తెలిపి, జాగ్రత్త చర్యలను తెలియజేసారు. రబీ 2024-25 కి సంబందించి ఈ పంట నమోదు కార్యక్రమం జరుగుతుంది కావున రైతులు అందరూ తప్పనిసరిగా రబీ సీజన్లో వేసిన ప్రతి ఒక్క పంట ను నమోదు చేయించుకోవాలని తెలిపారు. ఈ పంట నమోదు చేసుకోవడం వలన అతివృష్టి, అనావృష్టి వచ్చినప్పుడు నష్టపోయిన పంటలకు ప్రభుత్వం ద్వారా అందించే నష్టపరిహారం, పంటల భీమా, మద్దతు ధర, సున్నా వడ్డీ తదితర ప్రభుత్వ సహాయాలు అందాలంటే తప్పనిసరిగా ఈ పంట నమోదు చేసుకొని ఉండాలని తెలిపారు. గ్రామ సభ అనంతరం మినుము, శనగ మొదలైన పంటలు పరిశీలించి ఆ పంటలలో వచ్చు చీడ పీడలు, వాటి నివారణ చర్యలు రైతుల కు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ గ్రామ వ్యవసాయ సహాయకులు పి .శివరాములు, బి. నాన్సీ ఆర్నాల్డ్, రైతులు పాల్గొన్నారు.






# నూతన సంవత్సర వేడుకల సందర్భంగా పెద్దారవీడు ఎస్సై సూచనలు

అగ్నిన్యూస్,పెద్దరావీడు(డిసెంబర్31):

నూతన సంవత్సర వేడుకల సందర్భంగా పెద్దారవీడు ఎస్సై సూచనలు చేశారు.ప్రజలకు ముందుగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.నూతన సంవత్సర వేడుకల సందర్భంగా మద్యం సేవించి వాహనాలు నడిపే వారికి డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ చేయబడి, వారి వాహనాలు సీజ్ చేయబడునని, బహిరంగ ప్రదేశాల్లో వేడుకలు పూర్తిగా నిషిద్ధమని తెలిపారు.సంబరాల పేరుతో రౌడీయిజం చేస్తే /ఉపేక్షించడం జరగదదని,వైన్ షాపులు, బార్లు ,రెస్టారెంట్లు నిర్ణీత సమయంలోనే మూసివేయాలన్నారు.పెద్ద శబ్దాలతో గుంపులు ,గుంపులుగా డీజేలు పెట్టరాదనీ, అసాంఘిక, అనుచిత, అనుమతులు లేని కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు, చట్టపరమైన చర్యలు తీసుకొనబడతాయని తెలిపారు.సైలెన్సర్లు తీసేసి అధిక శబ్దాలతో రాష్ డ్రైవింగ్, రేసులు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకొన బడతాయన్నారు తాగి వాహనం నడపడం ప్రమాదకరం అది మీకు, మీ కుటుంబానికి కాదు కొన్ని సందర్భాల్లో మీ తోటి ప్రయాణికులకు కూడా ప్రాణాపాయమని,నిన్నటి వరకు నేర్చుకున్నాం,రేపటి కోసం ఆలోచిద్దాం, నూతన సంవత్సరాన్ని నూతనంగా ప్రారంభిద్దామని పెద్దారవీడు ఎస్సై పి.అనిల్ కుమార్ తెలిపారు.

# నేడు ప్రజలకు అందుబాటులో ఎమ్మెల్యే తాటిపర్తి



అగ్నిన్యూస్,యర్రగొండపాలెం (డిసెంబర్31):

నూతన సంవత్సర వేడుకలలో భాగంగా ఎర్రగొండపాలెం శాసనసభ్యులు రాష్ట్ర అధికార ప్రతినిధి తాటిపర్తి చంద్రశేఖర్ నేడు ప్రజలకు అందుబాటులో ఉన్నారని కార్యాలయ వర్గాలు తెలిపాయి. ఉదయం 9 గంటలకు ఆయన నివాస గృహంలో కేక్ కటింగ్ కార్యక్రమం ప్రారంభమవుతుందని కార్యాలయవర్గాలు తెలియజేశాయి. ముఖ్యంగా నేడు శుభాకాంక్షలు తెలియజేయడానికి వచ్చే వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు ప్రజలు అధికారులు ఏ ఒక్కరూ శాలువాలు పోలమాలలతో రావద్దని విద్యార్థులకు అవసరమైన నోట్ పుస్తకాలు ప్యాడ్ లు. పెన్నులు పెన్సిళ్లను అందజేయాలని ఆయన కోరారు. దయచేసి ఏ ఒక్కరు కూడా శాలువాలు పూలమాలలు బొకేలు తీసుకుని రావద్దని కార్యాలయ వర్గాలు తెలిపాయి.





## మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

**కంభం ఎస్సై బి.నరసింహారావు**




అగ్ని న్యూస్,కంభం(డిసెంబర్ 31):

ప్రజలందరూ బాధ్యతాయుతంగా బంధుమిత్రులతో కలిసి ఆనందంగా నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని , ప్రజలందరి జీవితాల్లో వెలుగులు నింపాలని, సరికొత్త విజయాలను అందుకొని అందరూ సుఖశాంతులతో ఆయు: ఆరోగ్యాలతో వర్ధిల్లాలని ప్రజలందరికీ కంభం ఎస్సై బి.నరసింహారావు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా వైన్ షాపులు, బార్లు, రెస్టారెంట్లు, దాబాలు, మరియు ఇతర అవుట్ లైట్లు, వ్యాపార సముదాయాలను నిర్దేశిత సమయాలలో మూసివేయాలని లేనిచో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, డ్రంక్ %డ% డ్రైవ్ ప్రత్యేక దృష్టి చేపట్టామని, అధిక మద్యం మత్తులో వాహనాలు నడుపుతూ పట్టుబడిన వ్యక్తులపై కేసు నమోదు చేసి వారి వాహనాలు సీజ్ చేయటం జరుగుతుందన్నారు.న్యూ ఇయర్ వేడుకలు జరుపుకొనుటకు ప్రజలు ఎక్కువ సంఖ్యలో బహిరంగ ప్రదేశాలు, రోడ్డు కుడళ్ళల్లో గుమి గూడటం, బహిరంగంగా పార్టీలు, పెద్దపెద్ద ధ్వనులతో లౌడ్ స్పీకర్లు/ డీజే లు పెట్టి ప్రజా శాంతికి,ప్రజా క్రమానికి భంగం కలిగించరాదు.అని చెప్పారు.




Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)